18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 23 సెప్టెంబర్ 2024
పేజీలు : 8

# నేడే మాజీ మంత్రి మహేందర్ రెడ్డి బర్త్‌డే

- పెద్ద ఎత్తున వేడుకలకు సిద్ధమవుతున్న, నేతలు, శ్రేయభిలాషులు
- ఎక్కడ చూసిన వెలసిన బ్యానర్స్



తాండూరు ,మేజర్ న్యూస్ :(సెప్టెంబర్ 22): మాజీ మంత్రి, ప్రస్తుత ఉమ్మడి రంగ రెడ్డి జిల్లా ఎమ్మెల్సి పట్నం మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నేడు సోమ వారం నాడు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు జరుపుకోనున్నారు. హైదరాబాద్ నగ రంలోని బంజార హిల్స్ రోడ్ నెంబర్ 12లో గల తమ నివాసంలో ఈ వేడు కలు జరుగనున్నాయి. పట్నం బర్త్ డే అనగానే తాండూరు తో పాటు ఉమ్మడి రంగ రెడ్డి జిల్లా లోని నాలు మూలల నుండి పార్టీ క్యాడర్, శ్రేయోభిలాషి లు, ప్రభుత్వ పెద్ద లు, ఎమ్మెల్యే లు తరలి వస్తుంటారు. బర్త్ డే వేడుకలకు వచ్చే వారి కోసం నగర సమీపంలోని శంకర్ పల్లీ దగ్గర గల ఒక రిసార్ట్‌లో భోజనం ఏర్పాట్లు చేయ డం అనవయతీగా వస్తుంది. మిగతా 3లో

# మక్తలో భారీ దొంగతనం

- రెండు కోట్లక పైగా నగదు,
- 35తులాల బంగారు నగలు అపహరణ



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 22) : గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి చొరబడి రూ. 2కోట్ల 2లక్షల నగదు, 35తులాల బంగారు ఆభరణాలు చోరి చేసిన సంఘటన పోచారం ఐటి కారిడార్ పోలీసు స్టేషన్ పరిధి మక్తా గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున జరిగింది. పోచారం ఐటీసీ కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలో సంచలనంగా మారిన చోరి కేసు వివరాలు ఇన్‌స్పెక్టర్ రాజువర్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్ పరిధి మక్త గ్రామంలో భైనగారి నాగభూషణం, పద్మమ్మ దంపతులు నివాసం ఉంటున్నారు. నాగభూషనంకు నారపల్లిలో డేయిరీఫాం ఉంది. అందులో 30కి పైగా పాలిచ్చే గేదేలు, ఆవులు ఉంటాయి. ప్రతి రోజు తెల్లవారు జామున 4 గంటలకు డేయిరీఫాం కు వెళ్లి పాలు సరఫరా చేస్తుంటాడు. కాగ ఇటీవల శంకర్‌పల్లిలోని భూమిని అమ్మగా రూ. 2కోట్ల 2లక్షలు అడ్వాన్స్ కింద డబ్బులు వచ్చాయి. అట్టి డబ్బులను ఇతరులకు ఇవ్వాల్సి ఉండగా బెడ్ రూమ్‌లోని డ్రెసింగ్ టేబులోలో బద్రపరిచారు. మిగతా 3లో

# ప్రపంచం మెచ్చిన నేత నరేంద్ర మోదీ

- రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్
- సమాజ సేవలో ముందు ఉండే పార్టీ బీజేపీ
- తుక్కుగూడ మున్సిపాలిటీలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న బీజేపీ నాయకులు




మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 22): ప్రపంచ మెచ్చిన నేత భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ అని రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఆదివారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో భారతదేశ ప్రధాని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు టి యాదీశ్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు, బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఫ్రీ కంటి పరీక్షలు కార్యక్రమానికి ముఖ్య అతిధి పాల్గొన్న డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ... నరేంద్ర మోదీ భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో నెంబర్ వన్ దేశంగా తయారు చేయాలని ఉద్దేశంతో అనేకమైన అభివృద్ధికార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమాలకు దేశ ప్రజలందరూ మద్దతు తెలుపాలని కోరారు అదే విధంగా మోడీ జన్మదిన సందర్భంగా ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టడం చాలా సంతోషకరమని మనందరం కలిసి నరేంద్ర మోడీకి వంద సంవత్సరాలు సుఖ సంతోషాల తో వర్ధిల్లాలని ఆ భగవంతుని కోరుకుందామని పిలుపునివ్వడం జరిగింది. మిగతా 2లో

# కన్హాశాంతివనంలో ముగిసిన యువజన సదస్సు

★ ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22): నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతి వనం హార్ట్‌ఫుల్‌నెస్ కేంద్రంలో గత మూడురోజులుగా కొనసాగిన యువజన సదస్సు ఆదివారం ముగిసింది. ముగింపు వేడుకలకు తెలంగాణ ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా రామచంద్రమిషన్ అధ్యక్షులు కమలేష్‌పటేల్ (దాజీ) ఆధ్వర్యంలో మంత్రిని సత్కరించారు. మిగతా 2లో

# విశ్వకర్మ మహా యజ్ఞంలో పాల్గొన్న మాజీ మంత్రి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 22): విశ్వకర్మ మహా యజ్ఞం పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ అడవి రెడ్డి గార్డెన్ లో జరిగిన విశ్వకర్మ మహా యజ్ఞం పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. మిగతా 2లో




# గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా చిలుక మధుసూదన్ రెడ్డి నియామకం





తుర్కయంజాల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22) :రాష్ట్రంలోనే అతి పెద్ద మార్కెట్ గా పేరు గాంచిన గడ్డి అన్నారం వ్యవసాయ (పండ్లు)మార్కెట్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు అయిన చిలుక మధుసూదన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనకు చైర్మన్ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డిలను వారి కార్యాలయాలలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి, మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, బండి మధుసూదన్ రావు, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.





# మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22):కడ్తాల్ మండల కేంద్రనికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త వరికుప్పల మహేష్ (31) ఆదివారం తెల్లవారుజామున స్థానిక జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ మేరకు రోడ్డు ప్రమాదం విషయం తెలుసుకున్న కడ్తాల్ తాజా మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ తదితరులు ఆసుపత్రికి చేరుకొని మహేష్ మృతదేహాన్ని పరామర్శించి కుటుంబీకులను ఓదార్చారు. అనంతరం మహేష్ మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ చైర్మన్, మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్ 5వేల రూపాయలు, తాజా మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి 5వేల రూపాయలు, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ 5వేల రూపాయలతో పాటు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ 5వేల రూపాయలు మొత్తం 20వేల రూపాయలను మహేష్ కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా గడిచిన 9యేండ్ల కాలంగా బిఆర్ఎస్ లో మహేష్ కీలకభూమిక పోశించేవాడని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని వారు పేర్కొన్నారు. మహేష్‌కు నివాళులర్పించినవారిలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు వరికుప్పల వెంకటేష్,, వరికుప్పల మహేష్, జంగయ్యయాదవ్, బిక్కునాయక్, యాదయ్య, వాస శ్రీనివాస్, మల్లేష్, మహేష్ తదితరులున్నారు.

# న్యూస్టార్ యూత్ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో గణనాధుని నిమర్జనోత్సవం

### భారీ ధర పలికిన న్యూస్ స్టార్ గణపతి లడ్డూ



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22) : మండల కేంద్రంలోని న్యూ స్టార్ యూత్ యువజన సంఘం ఉత్సవ కమిటి ఆద్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాధుడి నిమరర్జనోత్సవ కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి ఉత్సవ కమిటి సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయకుని చేతి లడ్డు ప్రసాదం వేలం నిర్వహించగా 1లక్ష116రూపాయలకు గడ్డల నవీన్ స్వామి వారి దివ్య ప్రసాదం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా లడ్డు ప్రసాదం గ్రహిత నవీన్‌ను ఉత్సవ కమిటి ఆద్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గణపతి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఊరేగిస్తు బ్యాండు వాయిద్యాలు, యువకుల నృత్యాలు, మహిళల బతుకమ్మల మధ్య గణనాధుడిని నిమర్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు, తదతరులు పాల్గోన్నారు.

# వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు

### – బీజేఎంసీ మేయర్ ప్రతినిధి ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అండగా ఉంటామని కార్పోరేషన్ మేయర్ ప్రతినిధి మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. ఇటీవల ఆకస్మికంగా కురిసిన వర్షాలతో దెబ్బ తిన్న ప్రాంతాలను మేయర్ ప్రతినిధి ప్రేమ్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులతో చర్చిస్తున్నామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. దిగువ ప్రాంతాల్లో వర్షపునీరు, మురుగునీరు కలిసి ఇళ్లల్లో చేరే ప్రమాదం ఉంటుందని, ఈ మేరకు అందరినీ అప్రమత్తంగా చేస్తున్నామన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డా వెంటనే తమకు తెలియజేయాలని, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. రోడ్లపై మురుగునీరు నిలిస్తే సత్వరమే తొలగింపు చర్యలను ముమ్మరం చేస్తామన్నారు. దీంతోపాటు వైద్యారోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేసి దోమల వృద్ధిని నిరోధిస్తామని తెలిపారు.

# ప్రపంచ తొలి వాస్తు శిల్పిగా సృష్టికర్తగా విరాట్ విశ్వకర్మ

### ★భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 22): ప్రపంచ తొలి వాస్తు శిల్పిగా సృష్టికర్తగా విరాట్ విశ్వకర్మ భగవానుడు పేరుగాంచారని దేవతల గురువు అయినా భగవాన్ విరాట్ విశ్వకర్మ సైన్స్ కూడ కనిపెట్టలేని ఎన్నో గొప్ప నిర్మాణాలు చేశారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందేల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో విరాట్ విశ్వకర్మ భగవానుడి జయంతిని పురస్కరించుకొని విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహా హోమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.... దేవతల గురువు అయిన భగవాన్ విరాట్ విశ్వకర్మ ఎన్నో శాయ విషయాలను కూడ క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు తెలిపారని పేర్కొన్నారు. విశ్వకర్మ వేసిన బీజమే దిన దిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. కావున కులాలకు అతీతంగా హిందువులందరూ విశ్వకర్మ తత్వాన్ని అర్థం చేసుకొని ముందుకు సాగాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, విశ్వకర్మ సంఘం సభ్యులు కుమారస్వామి, బీజేపీ బీజేవైఎం నాయకులు వివిధ కాలనీల వాసులు పాల్గొన్నారు.

# కన్హాశాంతివనంలో ముగిసిన యువజన సదస్సు



**మొదటిపేజీ తరువాయి...**

అనంతరం జాయెద్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ది ఎన్విరాన్‌మెంట్ డిప్యూటీ చైర్మన్ డాక్టర్ హమ్దాన్ అల్ షార్, పలువురు ప్రముఖులు ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువజన సదస్సుక హాజరైన రాష్ట్ర మంత్రికి, ఇతర ప్రముఖులకు రామచంద్రమిషన్ అధ్యక్షులు దాజీ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హార్ట్‌ఫుల్‌నెస్ కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం మెచ్చిన నేత నరేంద్ర మోదీ

**మొదటిపేజీ తరువాయి...** చేవెళ్ల ఎంపీ కొండ విశ్వ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ దేశం అభివృద్ధి గురించి ఆలోచిస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో దేశంపై వ్యతిరేకంగా విష ప్రచారం చేస్తున్నారని ఇది దేశ ప్రజలందరూ గమనిస్తున్నారని అదేవిధంగా రాహుల్ గాంధీ ఎన్ని జిమ్మిక్కులు చేసిన దేశానికి ప్రధాని అయ్యే అవకాశం లేదని చెప్పారుఈ యొక్క శిబిరంలో 113 మంది రక్త దానం చేయడం జరిగింది, 230మంది హెల్త్ చెక్ అప్ చేసుకోవడం జరిగింది, 300 మంది కంటి పరీక్షలు నిర్వహించారు. 30 మందికి ఉచిత ఆపరేషన్ కు అవసరం ఉందని తెలిపారు. తర్వాత ఆపరేషన్ కు సమాచారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోబీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర నాయకులు బోసు పల్లి ప్రతాప్ పోరెడ్డి అర్జున్ రెడ్డి, కాసాని శ్రీను,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్ రాజ్ ,మాధవ్ రెడ్డి ,, ఉటు మహేందర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర దిలీప్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలరు బోధ యాదగిరి రెడ్డి ,చింతల రాఘవేందర్, గోవర్ధన్ రెడ్డి,బస్వ.రఘు గౌడ్, రూపక్, విజేందర్ రెడ్డి , బొర్ర సాయిలు,ఓం ప్రకాష్, స్థానిక కౌన్సిలర్ రాజమోని రాజు, బాకి విలాస్, జిల్లా నాయకులు ఐ. ప్రశాంత్, అఖిల్ కుమార్,మాధవ్, హరికృష్ణ, ముత్యాల అనిల్,శశిధర్ రెడ్డి, మహేందర్, వరుణ్ , బీజేపీ బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ మహా యజ్ఞంలో పాల్గొన్న మాజీ మంత్రి

**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబితా ఇంద్రారెడ్డిని విశ్వకర్మ కుటుంబ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... యావత్ తెలంగాణ ప్రజలందరినీ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులలో ఉండేటట్లు చూడాలని మహా యజ్ఞంలో కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ జనరల్ సెక్రటరీ అరవింద్ శర్మ, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, ఆర్కేపురం అధ్యక్షులు నగేష్ ,బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేటర్ ఏనుగు రామిరెడ్డి, సీనియర్ నాయకులు లోకసాని కొండల్రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు బిక్షపతి చారి,నాయకులు కార్యకర్తలు విశ్వకర్మ కుటుంబ సభ్యులు అభిమానులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులుకు మారథాన్ రన్నింగ్



షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 22 ) :స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాలు రోజు వారి కార్యక్రమంలో భాగంగా షాబాద్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిత ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్ విద్యార్థులు అందరితో కలిసి మారథాన్ రన్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిత మాట్లాడుతూ శరీరం ద్రుడత్వం కోసం, ఆరోగ్యంగా ఉండాడానికి వ్యాయామం ఎంత తోడ్పడుతుందని తెలిపారు. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం తో శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. అనంతరం పిల్లలందరికీ అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, ఎస్సీ హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడే మాజీ మంత్రి మహేందర్ రెడ్డి బర్త్‌డే

**మొదటిపేజీ తరువాయి...** ఈ సరి కూడా అక్కడనే ఏర్పాట్లు చేశారు. మహేందర్ రెడ్డి బర్త్‌డే సందర్భంగా తాండూరు టౌన్‌తో పాటు వికారాబాద్, చేవెళ్ల, మోహినాబాద్, తదితర ప్రాంతాలలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు వెలిసాయి. ఆ బ్యానర్స్ లల్లో సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేల ఫోటోలు పొందుపర్చారు. వివిధ ప్రాంతాల నుండి అభిమానులు హైదరాబాద్‌కు తరలి వెళ్ళడానికి శ్రీకారం చుట్టారు.

## మక్తలో భారీ దొంగతనం

**మొదటిపేజీ తరువాయి...**
రోజు వారి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 4 గంటలకు భార్య పద్మమ్మ ఇంట్లో ఉండగా మేయిన్ డోర్‌కు గొళ్లెం పెట్టి డేయిరీఫాంకు వెళ్లాడు. అదే అదునుగా భావించిన గుర్తు తెలయని దొంగలు ఇంట్లోకి ప్రవేశించి డ్రెసింగ్ టేబుల్లో ఉన్న రూ. 2కోట్ల 2లక్షల నగదు, 35తులాల బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగులను చోరీ చేసి తలుపులు వేయకుండానే వెళ్లారు. ఉదయం 6 గంటల తర్వాత లేచిన భార్య పద్మమ్మకు తలుపులు తెరిచి ఉండతంతో బెడ్రూమ్ లోకి వెళ్లి చూడగా డ్రెసింగ్ టేబుల్ తలుపులు తెరిచి ఉన్నాయి. అందులో ఉన్న బ్యాగులను గమనించగా లేకపోవటంతో భర్త నాగభూషణంకు ఫోన్ చేసి తెలిపింది. చోరీ జరిగినట్లు నిర్ధారణకు వచ్చిన నాగభూషణం పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ రాజు వర్మలు కూస్ టీం, డాగ్ స్క్వాడ్ లను రప్పించి ఆధారాలు సేకరించారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

**పోలీసుల అదుపులో అనుమానితులు**
మక్త గ్రామంలో జరిగిన భారీ నగదు, బంగారు నగల చోరీ ఘటనలో సంబంధం ఉన్నట్లు భావిస్తున్న నాగభూషణం డ్రైవర్‌తో పాటు మరి కొంతమంది అనుమానితులను ఆదుపలోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ నెల 18న భూమి అమ్మగా వచ్చిన డబ్బుల సమాచారం నాగభూషణం డ్రైవర్‌కి తప్ప ఎవరికి తెలియదని బాధితుడు పోలీసులకు చెప్పటంతో అతనితో పాటు మరి కొంత మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

**దొంగలను త్వరలో పట్టుకుంటాం – ఏసీపీ చక్రపాణి**
మక్తలో జరిగిన భారీ నగదు, నగలను చోరీ చేసిన దొంగలను త్వరలో పట్టుకుంటామని ఏసీపీ చక్రపాణి తెలిపారు. నగదు కోల్పోయిన నాగభూషణం యిచ్చిన సమాచారం మేరకు విచారణ చేపట్టామని, నాలుగు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామని, తగు ఆధారాలతో దొంగలను పట్టుకుంటామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతతో పాటు శారీరక వ్యాయామం ఎంతో అవసరం

**– పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



2కె రన్‌లో చైర్మన్, కౌన్సిలర్లు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 22) : పరిసరాల పరిశుభ్రతతో పాటు శారీరక ఆరోగ్యానికి వ్యాయమం ఎంతో అవసరమని పోచారం మున్సిపల్ చైర్మన బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి భాగ్యనగర్ నందన వనంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మానవహారం, 2కె రన్ కార్యక్రామన్ని మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆదివారం పాౖరంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అపరిశుభ్రతతో ఎన్నో అంటువ్యాదులు వ్యాపిస్తున్నాయని, ఆరోగ్యకరమైన జీవనం కోసం బాధ్యతగా పరిసరాలు పరిశుభ్రతంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఉప్పల్ రేంజ్ ఆఫీసర్ శరత్ చంద్రారెడ్డి, కౌన్సిలర్లు సుర్వి రవీందర్ గౌడ్, గొంగళ్ళ మహేష్ కురుమ, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, శానిటేషన్ ఇన్స్‌ఫెక్టర్ వాణి, నాయకులు అబ్బవతిని నర్సింహా, సుర్వి శ్రీనివాస్ గౌడ్, ఆకిటీ బాల్‌రెడ్డి, పరుశురాం, మున్సిపాలిటీ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీమంత్రి హరీష్ రావును కలసిన బషీరాబాద్

**మండల బీసీ సంఘం అధ్యక్షుడు తలారి నరేందర్**



బషీరాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22)ః తెలంగాణ మాజీ మంత్రి సిద్దిపేట ప్రస్తుత శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు నివాసంలో బషీరాబాద్ మండల బీసీ సంఘం అధ్యక్షుడు తలారి నరేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు జనాభా ప్రాతిపదికంగా బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని భరోసా కల్పించారని ఇచ్చిన వాగ్దానం ప్రకారమే బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమం చేయడానికి బీసీ సామాజిక వర్గం ఏకధాటిపై రావాలని మాజీ మంత్రి హరీష్ రావు సూచించారు.. అదేవిధంగా రానున్న రోజుల్లో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు అధ్యక్షతన టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో నిక్కాసైన టిఆర్ఎస్ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో తలారి పోచప్ప, చెరుకు మహేష్ కుమార్, నారాయణపూర్ గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పోచారం మున్సిపాలిటీని రేబిస్ రహిత జోన్‌గా మార్చుతా..

**– చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



కుక్కలకు టీకాలు వేస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ : పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్‌షిప్‌లో ఆదివారం అంతర్జాతీయ రేబిస్ డే సందర్భంగా బ్లూ క్రాస్ సంస్థ సహకారంతో రేబిస్ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లూ క్రాస్ సంస్థ సహకారంతో మున్సిపాలిటీలో వీది కుక్కల బెడద తప్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం బ్లూ క్రాస్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ రోజు 320 పెంపుడు కుక్కలు, వీధి కుక్కలకు టీకాలు వేయడం జరిగిందని, 35 కుక్కలకు కుటుంబ నియంత్రణ చేయించడానికి తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హరిప్రసాద్ రావు, శానిటేషన్ ఇన్స్‌ఫెక్టర్ వాణి, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటీ బాల్ రెడ్డి, బ్లూ క్రాస్ ప్రతినిధులు కుమారి, వైద్యులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతోనే ప్రాణదానం

**రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి**

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 22): రక్తదానంతోనే ప్రాణదానమని, అన్నీ దానాల్లో కంటే రక్తదానం మిన్న అని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని షా బజార్‌లో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అత్యవసర సమయాల్లో ఆదుకునేందుకు ధాతలు ఇచ్చిన రక్తం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి మిలాద్ కమిటీ సభ్యులు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్, ఎండీ.యూసుఫ్ ఆసిఫ్‌ఖాన్, హాఫీజ్ ఎంఏ.రషీద్, అబ్దుల్ కరీం, అన్వర్ హుసేన్, మిలాద్ కమిటీ



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి

సభ్యులు షేక్ రుమాన్, ఎంఏ.రహీం, ఎండీ.సమీరుద్దీన్, ఎండీ.సిరాజ్, ఎండీ.సమీర్, ఎండీ.అమీరుద్దీన్, ఎండీ.ముఖ్తదీర్, ఎండీ.ఫసీర్, షేక్ ఇర్ఫాన్, రసూల్‌ఖాన్, రియసత్ అలీ, ఎండీ.ఫేరోజ్, ఎండీ.వాజీద్, ఎండీ.జావీద్, ఏంఏ. కరీమ్, డాక్టర్ షోయేబ్ తదితరులు పాల్గొన్నారు.

## దామగుండంలో నేవీ రాడార్ నిర్మాణంపై ప్రజాప్రతినిధులు మౌనం వీడాలి

**● హిందూ ధర్మ రక్షక్ సంఘ నాయకులు కమ్మరి ప్రశాంత్**



హిందూ ధర్మరక్షక్ సంఘ నాయకుడు కమ్మరి ప్రశాంత్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22)ః తెలంగాణ రాష్ట్రంలో నేవీ రాడర్ నిర్మించడం సంతోషకరమైనప్పటికీ దాని నిర్మాణం కోసం సుమారు 12 లక్షల చెట్లతో ఒక ఆనందకరమైనటు వంటి వాతావరణంలో ఉన్నటువంటి అడవి నాశనం చేసి నిర్మించడం హేమమైన చర్య హిందూ ధర్మ రక్షక్ సంఘ నాయకులు కమ్మరి ప్రశాంత్ అన్నారు. దామగుండం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం సుమారు 500 సంవత్సరాల క్రితం నుంచి పూజల అందుకుంటున్నటు వంటి ఈ గొప్ప శివాలయం కూడా నేవీ రాడార్ వల్ల తన యొక్క ప్రాముఖ్యతను, విశిష్టత ను కోల్పోతుంది. హైదరాబాద్ కు కూత వేటు దూరంలో ఉన్నటువంటి అడవి ఉష్ణోగ్రతను తగ్గిస్తూ స్వచ్ఛమైన గాలిని చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలకు పంపిణీ చేసే ఒక ఆక్సిజన్ కర్మాగారంగా ఉంది. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావర ణాన్ని కోల్పోయి అక్కడ మానవ వాళికే కాదు, జంతువులకు కూడా ఇబ్బంది కరమైన పరిస్థితులు నెలకొల్పడం మంచిది కాదు, వెంటనే ఈ యొక్క నిర్మాణాన్నీ నిలిపివేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు.

## కుల్కచర్లలో చైన్ స్నాచర్ హల్ చల్



సిసి ఫుటేజ్ ద్వారా వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ అన్వేష్ రెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని చైన్ స్నాచర్ హల్చల్ సృష్టించారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని మలిపెద్ది రత్నమాల మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఓ కిరాణా షాప్ నడిపిస్తున్నారు. కాగా ఆదివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఆ యొక్క కిరాన్ షాప్ కు ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వచ్చి రెండు సిగరెట్లు ఇవ్వమని అడగగా సిగరెట్లు ఇచ్చే క్రమంలో ఓ వ్యక్తి మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కునే ప్రయత్నం చేయగా ఆమె బంగారు గొలుసును గట్టిగా పట్టుకొని గట్టిగా అరవగా అట్టి వ్యక్తి గొలుసును విడిచిపెట్టి బయట ఉన్న స్కూటీపై పారిపోయాడు. అట్టి గొలుసు ఐదు తులాలు కలిగి ఉందని ఆ యొక్క చైన్స్ నేచర్ పై చర్యలు తీసుకోవాలని ఆదివారం కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని సీసీ ఫుటేజ్ ద్వారా వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు.

# దివ్యాంగులకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా బ్యాటరీ సైకిల్ పంపిణీ



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 22): ప్రశాంత్ నగర్ లో వికలాంగులకు బ్యాటరీ సైకిల్ ఇచ్చినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రశాంత్ నగర్ 35వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ సౌందర్య విజయ ఆధ్వర్యంలో అదే డివిజన్ కు చెందిన వికలాంగలైన లబ్ధిదారులు దర్శన్, అందుగుల దాసు లకు, రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు చేతుల మీదగా బ్యాటరీ సైకిల్స్ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....ప్రతినెల లబ్ధిదారులు తమ పెన్షన్ తీసుకునేందుకు ప్రశాంత నగర్ నుండి మీర్పేట్ వరకు సుమారు రెండు కిలోమీటర్లు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారని ఆమె దృష్టికి రావడంతో వెంటనే స్పందించి ఈ బ్యాటరీ సైకిల్ ఇవ్వడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ తీసుకోవచ్చని సబితా ఇంద్రారెడ్డి తెలపగా, జీవితాంతం ఆమెను , అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ ఏం దుర్గా,బి ఆర్ ఎస్ బడంగ్పేట్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, దీప్లాల్ చౌహన్, రమేష్,నర్సిరెడ్డితదితరులు పాల్గొన్నారు.

# దంపుడు బియ్యం సొసైటీ స్థలాన్ని కాపాడుకుంటాం...

- పార్టీలకు అతీతంగా కలసిరావాలి
- టిడిపి పోలీట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని దంపుడు బియ్యం సొసైటీకి చెందిన రు.5 కోట్ల విలువైన స్థలాన్ని ఎట్టి పరిస్థితితుల్లోనూ వదులుకోమని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు స్పష్టం చేశారు. ఆదివారం పట్టనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేత మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ వీరాంజనేయులు గౌడ్‌లతో కలసి ఆయన మాట్లాడుతూ 1958లో అప్పటి మాజీ ఎమ్మెల్యే రాయికల్ దామోదర రెడ్డి పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో గల 900 గజాల స్థలం తనకు అగ్రిమెంటు ఉన్నట్లు కోర్టులో చూపారన్నారు. దంపుడు బియ్యం సొసైటీ చైర్మెన్ గా అప్పట్లో గోనెల రామస్వామి, డైరక్టర్ లుగా కోడూరు ఈశ్వర్‌రావ్, దేవునిపల్లి శివరాములుగౌడ్, కురువ లింగయ్య, మాజీ ఎమ్మెల్యే దామోదర రెడ్డి ఉండేవారని అన్నారు. అంతేకాదు ఖాదీ గ్రామీణ బోర్డుకు తనఖా రూపంలో ఈ సొసైటీ 40 వేల రూపాయల రుణం ఉందని పేర్కొన్నారు. ఈ భూమి హరికిషన్‌లోయాకు సంబందించినదని, ఆయనకు చెందిన 4 ప్లాట్లు (900 గజాలు ) సొసైటీకి ఉండగా అట్టి భూమి తనఖా పెట్టి రుణం తీసుకున్న తరువాత మళ్లీ అదే స్థలాన్ని అగ్రిమెంటు చేసే అధికారం హరికిషన్ లోయాకు ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. భూమిని కాపాడాల్సిన వారే కబలించాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జిల్లా కలక్టర్లు మదుసుధన్ రావు, పురుషోత్తం రెడ్డి లు భూమిని సరక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ప్రతులను ఆయన మీడియాకు చూపించాడు. ఈ భూమి విషయంలో గతంలో మాజీ ఎమ్మెల్యే దామోదర రెడ్డిపై కేసులు నమోదయ్యాయని తెలిపారు. అధికారులు తమ విధుల పట్ల , ప్రభుత్వ ఆసుపత్రిని కాపాడటంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. భూమి కి సంబందించిన దస్త్రాలు వారి దగ్గర బద్రపరచకపోవడం ఏమిటని ప్రశ్నించారు. దంపుడు బియ్యం సొసైటీ భూమిని కాపాడుకునేందుకు హైకోర్టును ఆశ్రయించనున్నట్లు ఆయన తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు ఉపయోగపడే స్థలాన్ని పరిరక్షించేందుకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

# జీర్ణవ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి విశేష స్పందన

**-300మందికి పైగా వైద్య పరీక్షలు -జీవనశైలి, ఆహార అలవాట్లు మార్చుకోవాలి : డాక్టర్ విమలాకర్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 22) ః చేవెళ్ల మండలం దేవునిఎర్రవల్లి గ్రామంలోని ఎస్ఎల్‌వి ఫంక్షన్ హాల్ ఆదివారం టీం విమలాకర్ ఫౌండేషన్-కిమ్స్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఉచిత జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈశిబిరంలో మండలంలోని ఆయా గ్రామాల నుంచి 300లకు పైగా ప్రజలు పాల్గొని వివిధ రోగాలకు సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. జీర్ణ వ్యవస్థ క్యాన్సర్‌ను నిర్ధేశించే అల్ట్రా సౌండ్, ఎండోస్కోపి, ప్రోక్టోస్కోపి, లివర్ ఫంక్షన్ టెస్ట్, సిబిపి, లిపిడి ప్రొఫైల్, హేపటైటిస్, వైర్ స్క్రీనింగ్, గుండెకు సంబంధించిన ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ విమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ....ప్రస్తుత కాలంలో జీవనశైలి, ఆహార అలవాట్ల వల్ల జీర్ణ వ్యవస్థ క్యాన్సర్లు సంభవించే శాతం పెరిగిందని, ప్రతి ఒక్కరు తమ ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పు చేసుకుని తరచు స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవాలని సూచిం చారు. స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవడం వలన క్యాన్సర్ బారిన పడ కుండా ఉండ వచ్చన్నారు. గ్రామీణ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. వేల రూపాయలు ఖర్చు చేసే పరీక్షలను గ్రామం లో ఉచితంగా నిర్వ హించడం జరి గిందన్నారు. 6నెలలకు ఒక్కసారైనా వైద్య పరీక్షలు చేయించుకుంటే తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండవచ్చన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే వైద్యుల సూచనలు, సలహాలు పాటించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈశిబిరంలో వైద్యులు దినేష్‌రెడ్డి, రోషన్‌రెడ్డి, గౌరాంగ్, మహేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ప్రణీత్ మృతదేహానికి పూలమాలవేసి నివాళి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 22):ఇటీవల కెనడాలో ప్రమాదవశాత్తు మృతి చెందిన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ యువకుడు అడపు ప్రణిత్ మృతదేహం ఆదివారం నాడు అతని నివాసం బాలాపూర్ ఎక్స్ రోడ్డు అయోధ్య నగర్ కు చేరుకోవడం జరిగింది. గత రెండు రోజుల క్రితం ఈ విషయం తెలిసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిన సంగతి తెలిసినదే కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి రావడం విశిష్టమే తదుపరి ప్రణీత్ మృతదేహాన్ని త్వరగా ఇండియాకు తీసుకురావడానికి కృషి చేయాలని సబితా ఇంద్రారెడ్డిని వారి కుటుంబ సభ్యులు కోరుకున్నారు. సబిత ఇంద్రారెడ్డి వెంటనే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కు ఫోన్ ద్వారా తెలియజేసి తొందరగా ప్రణిత్ మృతదేహాన్ని ఇండియాకు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు ప్రణీత్ పార్థివ దేహం వారి నివాసానికి చేరుకుంది హుటాహుటిన బయలుదేరి నివాసానికి వెళ్లి ప్రణీత్ పార్థివ దేహానికి సబితా ఇంద్రారెడ్డి పూలమాల వేసే నివాళి అర్పించి శోకస ముద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చే ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు నివాళులర్పించారు.



## గ్లోబల్ ట్రీ స్కూల్‌కి చిత్రలేఖనంలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22):గ్లోబల్ ట్రీ స్కూల్ విద్యార్థి వి. హర్షిత్ రంగారెడ్డి జిల్లాలో ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి వారి ఆశ్రమంలో రాష్ట్ర స్థాయి చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గ్లోబల్ ట్రీ స్కూల్ నుండి వి. హర్షిత్ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి నగదు 6వేల రూపాలు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అనంతరం చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించడం వలన విద్యార్థుల యొక్క మేధాశక్తి మెరుగుపడుతుందని శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ హన్మంతు, చిన్న జీయర్ స్వామి, అహోబిల క్షేత్రం రామానుజ జీయర్ స్వామి, మై హోం సంస్థ అధినేత డా? రామేశ్వర్ రావు, ఐఏఎస్ అధికారి జగదీశ్, అడ్వైసర్ నైన నాథ, ట్రస్మా స్టేట్ చీఫ్ అడ్వైసర్ యాదగిరి శేకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విరాట్ విశ్వకర్మ భగవానుడి మహా యజ్ఞం



కందుకూరు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 22): విరాట్ విశ్వకర్మ భగవానుడి మహా యజ్ఞం( జయంతి)ని ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ జయంతి ని పురస్కరించుకొని ఆదివారం కందుకూరు మండలం నేదునూరులో విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు ప్రశాంత్ చారీ, ముకుంద చారీ ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ప్రపంచపు తొలి వాస్తు శిల్పిగా, సృష్టికర్తగా విరాట్ విశ్వకర్మ భగవానుడు పేరుగాంచారని, దేవతల గురువైన భగవాన్ విరాట్ విశ్వకర్మ సైన్స్ కూడా కనిపెట్టలేని ఎన్నో గొప్ప నిర్మాణాలు చేశారన్నారు, సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ విశ్వకర్మ వేసిన బీజమే దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణులు రామకృష్ణ చారి, బ్రహ్మాచారి, ఈశ్వర్ చారి, నరసింహ చారి, దేవోజ్ శ్రీనివాస్ చారి, జగన్ చారి, గణేష్ చారి, మధుసూదనా చారి, సద్గుణ చారి, పవన్ చారి, గ్రామస్తులు రాకేష్ గౌడ్, రవీందర్ గౌడ్, సోమరాజు వెంకటేష్, పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 22) : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం అని కాంగ్రెస్ పార్టీ యువ నేత కనకమామిడి అంజయ్య అన్నారు. ఆదివారం కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ గ్రామ మహిళలకు వంట గ్యాస్ కనేక్షన్లు పత్రాలను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందింస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, ఉచిత కరెంట్ ( జిరో బిల్లు ) అమలు చేసిందరి, రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణ మాఫీఅమలు చేశారని, ప్రస్తుతం 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. రైతులకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమలంలో మామిడిపల్లి రవి, రేషన్ డీలర్ అరుణ రాంచెంద్రరెడ్డి, నర్సింహులు, మహిళలు పాల్గోన్నారు.

# అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్ల పట్టాలు

● జిల్లాలో అర్హులైన జర్నలిస్టుల గుర్తింపుకు టీయుడబ్ల్యుజే శ్రీకారం ● త్వరలో సీఎంతో జరుగనున్న జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు జి.బాల రాజు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల కోసం జిల్లాలోని జర్నలిస్టుల నుంచి వివరాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కమిటీ తీర్మానించింది. ఆదివారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ సూరారం లో జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు త్వరలోనే సీఎం తో నిర్వహించనున్న జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలిరావాలని, మేడ్చల్ జిల్లా నుంచి కూడా పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మేడ్చల్ జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు జి. బాలరాజు, ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట రాంరెడ్డిలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి మేడ్చల్ జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టుల నుంచి నియోజకవర్గాల వారిగా వివరాలను సేకరించనున్న ట్లు వెల్లడించారు. యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి నియోజకవర్గాల వారిగా జర్నలిస్టుల సమావేశాలు నిర్వహించి వివరాలు సేకరించి రాష్ట్ర యూనియన్ కు సమర్పిస్తామని తెలిపారు. జర్నలిస్టులు అందరూ యూనియన్ జారీ చేసిన దరఖాస్తులను సిద్ధం చేసుకోవాలని, దరఖాస్తు తోపాటు జర్నలిస్టుగా తమ సీనియారిటీకి సంబంధించిన గుర్తింపు కార్డులను, ప్రతి ఒక్క జర్నలిస్టు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఇతర ధ్రువపత్రాలను జత చేయాల్సి ఉంటుందని సూచించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కోశాధికారి బిక్షపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని నియోజకవర్గాల అధ్యక్ష కార్యదర్శు లు, వివిధ మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇప్పాయిపల్లిలో దేవి నవరాత్రుల ఉత్సవాల కమిటీ ఎన్నిక



నూతన నవరాత్రి ఉత్సవ కమిటీ ఎన్నుకుంటున్న గ్రామస్తులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలకు ఏకగ్రీవంగా అధ్యక్షునిగా జంగం మల్లయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా గుండుమల్ల ఆనంద్, ప్రధాన కార్యదర్శి బోలసాని బాల్ రెడ్డి, కోశాధికారిగా మందుల శంకర్, కార్యవర్గ సభ్యులు మాలే రఘు, వెన్నచెట్టి ఆంజిలయ్య, కురుంపల్లి నర్సింలు, షాబాద్ శ్రీనివాస్, అవుసల విజయ్ కుమార్, గోపాల్ నాయక్, యాదయ్య, వెన్నచటి వెంకటేష్, పోటి చంద్రయ్య, పసుల మల్లయ్య, గాదె మొగులయ్య, మేరుగు నరేష్, చిన్నయ్య, సలహాదారులు రాములు, భీమ్ సింగ్ చవాన్, కావలి నరసింహులు, గాదె రామయ్య, వాడేలా బాలచంద్రయ్య, కే.రాంజీ, మాలే రామచంద్రయ్య, వాడేలా కిష్టయ్య ధ్యానముని నర్సింలు, నీల రాఘవేందర్ లను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. తేదీ03-10-2024 నుండి13-10-2024 వరకు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అమ్మవారికికుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు, వివిధ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో అక్రమంగా ఇసుక నిల్వలు

● నిద్ర మత్తులో అటవీ అధికారులు



అక్రమంగా డంప్ చేసిన ఇసుక

ధారూర్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): అటవీ ప్రాంతంలో అక్రమంగా ఇసుక నిల్వలు గుట్టలుగా నిలిచాయి.మండల పరిధిలోని రాంపూర్ సమీపంలో గల భీమ్లా రైల్వే బ్రిడ్జి పక్కనే గుట్టలుగా ఇసుక నిల్వలు వెలసాయి. అయితే ఈ అటవీ ప్రాంతం ప్రధాన రహదారికి ఐదు కిలోమీటర్ల దూరంలో దట్టమైన అటవీ ప్రాంతంలో ఉంది.అదే అదునుగా తీసుకున్న అక్రమ ఇసుక రవాణా చేస్తున్న దళారులు స్టేషన్ ధారూర్ వాగు గుండా ఉదృతంగా ప్రవహిస్తూ భీమ్లా రైల్వే బ్రిడ్జి సమీపంలో ఇసుక దిబ్బలను పెట్టడంతో ఇసుక రవాణా చేస్తున్న కొందరు గుర్తుతెలియని ప్రైవేట్ వ్యక్తులు ఆ వాగులోంచి ఇసుకను తీసి అటవీ ప్రాంతంలో గుట్టలుగా ఇసుకను నిల్వ చేస్తున్నారు. ఇంత జరిగిన అటవీ శాఖ అధికారులు మాత్రం వారి వైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో మండల ప్రజలలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తుల నుండి సంబంధిత అధికారులకు ముడుపులు అందుతున్నాయా?అనే అనుమానాలు ప్రజలలో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక నిల్వలను ఆపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం : డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): ఆలయ నిర్మాణానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, భారతమ్మ దంపతులు పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి రూ. 1.20 ఒక లక్ష ఇరువై వేల రూపాయల విరాళం ఆలయ నిర్మాణ కమిటీకి కుటుంబ సమేతంగా అందజేశారు. ఈ సందర్భంగా భీంరెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతల కలిగి ఉండాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనందం, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఉడికే మంతయ్య, మడపతి కాశీనాథం, వీరసేవ సంఘం కులకచర్ల అధ్యక్షులు ఉడికే ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్, కమిటీ సభ్యులు మణి, వినోద్ కుమార్, ఈశ్వరయ్య, పంతుల శివ, ఈశ్వరయ్య, గ్రామ పెద్దలు భోగం శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న భీంరెడ్డి

# రాడర్ స్టేషన్‌పై ఎంపీ మాట్లాడిన తీరు సరైంది కాదు

● ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్, రామన్న మాదిగ, మల్లేష్, శ్రీనివాస్ గౌడ్



వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): ఇందిరా పార్కు వద్ద జరుగుతున్న సేవ్ దామగుండం నిరసన కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా నుండి బయలుదేరిన మద్దతుదారులను ఉద్దేశించి వై మహేందర్ మాట్లాడుతూ... దామగుండం సమస్య పైన ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి కనీసం అవగాహన లేకుండా ప్రాజెక్టు మీద ఎలాంటి సమాచారం లేకుండా ప్రెస్ మీట్ పెట్టి వికారాబాద్ జిల్లా ప్రజలను అవమానపరిచే విధంగా మాట్లాడడం సరైనది కాదన్నారు. 12 లక్షల చెట్లు పోతున్నట్లు నేవీ అధికారులు కోర్టుకు సబ్మిట్ చేసిన డాక్యుమెంట్లు పబ్లిక్ నోటీసు ఒకసారి పరిశీలన చేసుకోవాలన్నారు. గొర్లు, బర్లు, మేకలు పోయి అడవులను నాశనం చేస్తున్నాయని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాలో పశువులు అడవుల్లో మేత మేయకుంటే ఎక్కడ మేయాలో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ఈ ప్రాజెక్టును ఇంత అడవిని విధ్వంసం చేసి 12 లక్షలు చెట్లను కొట్టి వేసి ఇక్కడే పెట్టాల్సిన అవసరం ఏమిటో చెప్పలేదు వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ తో వికారాబాద్ జిల్లాకు స్థానిక ప్రజలకు ఏమి ఉపయోగం జరుగుతుందో చెప్పకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యం శ్రీనివాస్, ముదిరాజ్, సుబానయ్య, రాజేష్ ముదిరాజ్, సుభాష్, రవి యాదవ్, ప్రవీన్, మహేష్, మాణిక్యం ,శంకర్ నాయక్, శ్రీకాంత్, రమేష్ కుమార్ పూడూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యమ కళాకారులను ఆదుకోవాలి

● తెలంగాణ రాష్ట్ర కళాకారుల నిరుద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు



సమావేశంల మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర కళాకారుల నిరుద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు

వికారాబాద్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 22): తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పది సంవత్సరాలైనా నిజమైన ఉద్యమ కళాకారులను గుర్తించకుండా వారికి తీరని అన్యాయం జరిగిందని జానపద కళాకారుల వికారాబాద్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో కళాకారుల నిరుద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, ఆత్మీయ అతిథులుగా పి ఆనంద్ మాదిగ, రాష్ట్ర నాయకులు అనువాజ్ వెంకటేశం హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గత కొన్ని రోజులుగా మా వంతు ఖమ్మంలో జరిగిన వరద బీభత్సాన్ని దృష్టిలో పెట్టుకొని మా వంతుగా కొంత వరద బాధితులకు నిధులు సేకరించి సీఎం రిలీఫ్ ఫండ్ కి ఇవ్వడానికి ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారులు మమత అంజిలప్ప, కృష్ణ, శ్రీనివాస్, పెంటప్ప, విజయ్, రాజశేఖర్, అనిత, రేణుక, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన

## చీర్యాల లక్ష్మీనర్సింహా స్వామి ఆలయ ఫౌండర్ లక్ష్మీ నారాయణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లను శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి గౌడ్, హరి గౌడ్‌లు పాల్గొన్నారు.

# మా గ్రామంలో మరో తాండాను కలుపొద్దు

★గ్రామస్థులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లికి గూడూరు తాజా మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్త వినతి



కొత్తూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22): కొత్తూర్ మండలం పెద్దగుట్ట తాండను గూడూరు గ్రామపంచాయతిలో కలపకుండ మక్తగూడ గ్రామపంచాయతీలోనే ఉంచాలని ఆదివారం గూడూరు తాజా మాజీ ఉప సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో గ్రామస్తులు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు విన్నపించారు. ఈమేరకు నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతి వనంలో వారు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ దయానంద్‌గుప్త, గూడూరు గ్రామస్థులు మాట్లాడుతూ ఉమ్మడి గూడూరు గ్రామపంచాయతీలో ఉన్న మక్తగూడ , పెద్దగుట్ట తాండలను ఒక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారని, అదేవిధంగా మల్లాపూర్ తాండ, లోక్యతాండ, రాగ్యతాండ, కమ్మ తాండలను మరో గ్రామపంచాయతీగా ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. అయితే మక్తగూడ గ్రామపంచాయతీకి చెందిన పెద్దగుట్ట తాండవాసులు కొంతమంది గూడూరుకు వచ్చి స్థానికులు కొందరితో సంతకాలు పెట్టించుకుని మీ గ్రామపంచాయతీలోనే తాము కొనసాగుతామని చెప్పినట్లు వివరించారు. గూడూరు గ్రామపంచాయతీలో 1700 జనాభా ఉంటుందని, అదేవిధంగా 1250 మంది ఓటర్లు, 10 వార్డులు ఉన్నట్లు తెలిపారు. తమ గ్రామపంచాయతీలోకి మరెవరిని విలీనం చేయొద్దని వారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కోరారు. ఈ సందర్భంగా గూడూరు గ్రామస్థుల వినతిపట్ల ఎమ్మెల్యే వీర్లపల్లి సానుకూలంగా స్పందించినట్లు మాజీ ఉపసర్పంచ్ దయానంద్‌గుప్త వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గూడూర్ మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండు సురేశ్, చేగూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ పద్మారావు, నాయకులు రమేష్,,అశోక్, మల్లేష్, శివరాజ్,చెంద్రయ్య, వెంకటేష్, రాజు, శ్రీశైలం, మహేందర్‌రెడ్డి, నారాయణ, గణేశ్వర్, రవి,లింగం, యాదయ్య, సుధాకర్, రాఘవేందర్, వంశీ, నరేష్, సలీమ్, జంగయ్య, గోపాల్, బాలయ్య, కృష్ణయ్య, ప్రకాష్,, రాజు, శివరాజ్, గూడూర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 22) : ప్రాథమిక ఉన్నత పాఠశాల దేవునిఎర్రవల్లిలో 1999-2000 సంవత్సరంలో 7వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్వవిద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలను జరుపుకున్నారు. దేవునిఎర్రవల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళనంను ఉత్సహాంగా జరుపుకున్నారు. పూర్వవిద్యార్థులు అందరు ఒకేచోట కలుసుకున్నారు. ఆనాటి మధుర స్మృతులు పంచుకుని ఎంతో ఉత్సాహంగా గడిపారు. విద్యాబుద్దులు నేర్పిన గురువులను సన్మానించారు. సుమారు 25సంవత్సరాల తర్వాత ఇలా కలవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వవిద్యార్థులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇక ముందు కూడా ఇదే విధంగా ప్రతి సంవత్సరం కలవాలని, తమ పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తులో అన్ని రకాలుగా సహాయపడటానికి సిద్ధంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు.

# తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో అపవిత్ర పదార్థాలు

★ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం ★బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం నాయకులతో పలువురు నేతలు

బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 22):హిందువులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంలో అపవిత్ర పదార్థాలు కలపడం భక్తుల మనోభావాల ను దెబ్బతీయటమేనని భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్ళ గూడం రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండి దాదాపు 300 దేవాలయాలను కూల్చివేసిన హిందూ ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని ఎంతో ఆరాధ్యంగా భావించే లడ్డూలు కల్తీ చేసిన వారిని వెంబడి అరెస్టు చేసి తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన కలియుగ దైవం శ్రీశ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదం లడ్డుని అపవిత్రం చేసిన వారిని ఎవరిని కూడా వదిలిపెట్టడునీ కలియుగ దైవం అయిన శ్రీనివాసుడు అని మండిపడిన రామకృష్ణారెడ్డి. అదేవిధంగా హిందూ దేవి దేవతలను ఎవరినైనా సరే కించపరిచిన హిందూ మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎవరు చేసినా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి, సామ సంజీవరెడ్డి, జిల్లా



నాయకులు గుర్రం మల్లారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ దేవేందర్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, నవారు శ్రీనివాసరెడ్డి, మోరా లోకం, బెల్ట్ రాజు, రుద్రా నర్సింగరావు, మంత్రి మహేష్, చిత్రం శ్రీనివాస్, నిమ్మల రవికాంత్ గౌడ్ ,సైదులు, బంగారు సురేష్, వనరసేన శివారెడ్డి, అంజి, శశిధర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, పవన్, హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను బంద్ చేయాలి

– అంబేద్కర్ విగ్రహం ముందు నిరాహార దీక్ష



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ : మద్యం కారణంగా గ్రామంలో ప్రశాంత వాతావరణం దూరమవుతుందని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్‌ను దూరం చేసుకుంంటున్నారనే బాధ అతని మనసులో మెలిగింది. ఎవరికి ఎంతగా చెప్పిన గ్రామంలో బెల్టు దుకాణాలను అడ్డు వేయలేకపోయాడు. చే సేదేమి లేక అంబేద్కర్ విగ్రహం ముందు తమ గ్రామం నుండి మద్యం మహమ్మారిని త రిమివేయాలని కోరుతూ నిరాహారదీక్షకు దిగిన సంఘటన ఫరూఖ్‌నగర్ మండలం కిషన్ గ్రామంలో చోటుచేసుకుంది. కిషన్‌నగర్ గ్రామంలో మద్యం విచ్చల విడిగా దొరకడంతో చిన్నా, పెద్దా తేడా లేకుండా తాగుడుకు భానిసయ్యారని గ్రామానికి చెందిన శేఖర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. విద్యార్థులు కిరాణా షాపుల్లో మద్యం కొనుగోలు చేసి పాఠశాల ఆవరణలోనే తాగుతూ కనిపించారని , ఇవన్నీ చూసి తన మనసు చలించిపోయిందన్నారు. ఈ క్రమంలోనే శేఖర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరాహార దీక్షకు పూనుకున్నాడు. శేఖర్ తీసుకున్న నిర్ణయానికి గ్రామస్థులు, ప్రజా సంఘాలు మద్దతిచ్చాయి. గ్రామంలో బెల్టు షాపులు లేకుండా చేయాలని కోరుతూ ఎక్సైజ్ సిఐకి ఫిర్యాదు చేశారు.

# గ్రామాల్లో బీజేపీని మరింత బలోపేతం చేయాలి

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కందూరు శ్రీధర్ రెడ్డి**



షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 22 ) :బీజేపీ చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తున్నదని. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కందూరు శ్రీధర్రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని కక్కులూర్ గ్రామంలో పోలింగ్ బూత్ నెంబర్ 210, 2011లో బూత్ అధ్యక్షులు శ్రీధర్రెడ్డి శెట్టి, మురళీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదును చేపడుతున్నట్లు చెప్పారు. దేశంలో బీజేపీని అతి పెద్ద రాజకీయ పార్టీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని బీజేపీ శ్రేణులకు సూచించారు. పార్టీని గ్రామ స్థాయిలోను మరింత బలోపేతం చేయాలని ప్రతి కార్యకర్త కృషి చేయాలని చెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై నేడు యువకులు, మహిళలు పెద్దెత్తున తమ పార్టీలో సభ్యత్వం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీధర్, విష్ణు, సురేశ్, నరేష్, రాము, తదితరులున్నారు.

# కరాటేలో జాతీయస్థాయిలో విద్యార్థి ప్రతిభ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్: జాతీయస్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో గిరిజన విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఆదివారం పట్టణంలోని గ్రీన్ గార్డెన్ లో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే చాంపియన్ షిప పోటీలలో కడియాలకుంట తండాకు చెందిన మెగావత్ జశ్విక ఉత్తమ ప్రతిభ కనబరచి మొదటి స్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో మెగావత్ మహేష్ నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్‌లు రాహుల్, నరేందర్‌లు పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్య రక్తదాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : లయన్స్ క్లబ్ పీఆర్ఓ పాషా



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22) : మండల పరిదిలోని లింగారావు పల్లి గ్రామంలో ఈ నెల 24న కీర్తిశేషులు లయన్ కొత్త శంకరయ్య జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, పిఆర్ఓ పాషా తెలిపారు. ఈనెల 24న మెగా ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలుతలకొండపల్లి మండల కేంద్రంలోని లింగారావు పల్లి గ్రామంలో ఈ నెల 24న కీర్తిశేషులు లయన్ కొత్త శంకరయ్య గారి జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, పిఆర్ఓ పాషా తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం మందులు ఇవ్వడంతో పాటు హృద్రోహులకు యశోద హాస్పిటల్ హైదరాబాద్ డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9:30 గంటలకు కీర్తిశేషులు లయన్ కొత్త శంకరయ్య జ్ఞాపకార్థం తలకొండపల్లి మండల విద్యాధికారి కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఉచిత దంత వైద్య శిబిరం కూడా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కాబట్టి లయన్ మిత్రులందరు హాజరై తమ సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, పిఆర్ఓ పాషా తెలిపారు.

# కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న.. ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): కొమురవెల్లి మల్లిఖార్జున స్వామిని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లి దర్శించుకున్నారు. మల్లారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాకు మల్లన్న దేవుడంటే ఎంతో ఇష్టమని, మల్లిఖార్జున స్వామిని దర్శించుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరు సంతోషంగా ఉండాలని మల్లన్నను కోరుకున్నానని మల్లారెడ్డి తెలిపారు. మల్లన్నను దర్శించుకున్న వారిలో దయానంద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం..

- నేటి యువతరానికి ఆదర్శంగా నిలవాలి
- సేవాలాల్ సేన పరిగి తాలూకా అధ్యక్షుడు భాస్కర్ నాయక్



అనూషని సన్మానిస్తున్న భాస్కర్ నాయక్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనభర్చి ఉన్నత శిఖరాలకు చేరాలని తద్వార యువతకు ఆదర్శవంతంగా నిలవాలని సేవాలాల్ సేన పరిగి తాలూకా అధ్యక్షుడు భాస్కర్ నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బండమీది తండా గ్రామానికి చెందిన అనూష సివిల్ ఎస్ఐగా శిక్షణను పూర్తిచేసుకుని గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆమేను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ... మారుమూల ప్రాంతాలకు చెందిన యువతలో ప్రతిభకు కొదువ ఉండదని నిరూపించారని అన్నారు. రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలకు చేరుకుని ప్రతిభ ఉంటే ఎదైనా సాదించవచ్చని నిరూపించి అందరికి ఆదర్శంగా నిలవాలని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తండావాసులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి హెచ్ఎండిఏ అధ్యక్షుడిగా ఎంపల్లి పద్మారెడ్డి ఎన్నిక



మేడిపల్లి మేజర్ న్యూస్ సెప్టెంబర్ 22 : మేడిపల్లి హెచ్ఎండిఏ అధ్యక్షుడిగా ఎంపల్లి పద్మారెడ్డి ఎన్నికైయ్యారు. ఆదివారం మేడిపల్లి లే ఔట్లో జరిగిన ప్లాట్ల యజమానుల సమావేశంలో సభ్యులు అధ్యక్ష కార్యదర్శి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఈదునూరి హేమంత్ కుమార్ రెడ్డి. ఉపాధ్యక్షులుగా వి.సాంబయ్య, జె సాంబశివరావు, సి. సతీష్. కోశాధికారి వెంకట్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా ఏ. మహేష్. జగదీష్ సాయి, కార్యవర్గ సభ్యులుగా హనుమాన్ రెడ్డి, బి శ్రావణి. ఏ. ప్రదీప్. ఐటీ కోఆర్డినేటర్లుగా హెంబర్. జీవన్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన పద్మా రెడ్డి మాట్లాడుతూ లే అవుట్కి ప్రధానమైన 60 ఫీట్ల రోడ్డు ఏర్పాటు చేయాలని, లేఅవుట్ అభివృద్ధి పనులు ప్రారంభించాలని అదేవిధంగా స్థలాలు అన్యాక్రాంతం కాకుండా హెచ్ఎండిఏ అధికారులు పగడ్బందీ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 50 మంది పైనే ప్లాట్ల యజమానులు పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీ ఏర్పాటుతో కల్వకుర్తి నియోజకవర్గానికి మహర్దశ

★సి.ఎం రేవంత్‌రెడ్డి చొరవతో దక్షిణ తెలంగాణ శరవేగంగా అభివృద్ధి ★అభివృద్ధికి విపక్షాలు కలిసి రావాలి : టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫోర్త్ సిటి, రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణాలతో కల్వకుర్తి నియోజకవర్గానికి మహర్దశ చేకూరి ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సభులు; ఆమనగల్లు సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధికి ప్రతిపక్షాలు రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్యానాయక్ , కాంగ్రెస్ జిల్లా నాయకులు మండ్లి రాములు తదితరులతో కలిసి ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కందుకూర్ మండలంలోని బేగరకంచ, ముచ్చర్ల ప్రాంతంలో ఫోర్త్ సిటీ ఏర్పాటుతో ఉమ్మడి రంగారెడ్డి, పాలమూరు జిల్లాలకు మేలు జరిగి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ కు సమాంతరంగా ఫోర్త్ సిటీని అభివృద్ధి చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి సంకల్పానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ళ నుండి దక్షిణ తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై పదేండ్లు గడిచినా అప్పటి పాలకుల వివక్ష మూలంగా ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. దశాబ్దల కాలం తర్వాత ఈ ప్రాంత నేత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రత్యేకచొరవతో దక్షిణ తెలంగాణ అభివృద్ధికి కృషిచేస్తుంటే ఓర్వలేని కొన్ని స్వార్ధ శక్తులు అసత్య, దుష్ప్రచారాలకు తెరతీసి ప్రజలను అయోమయానికి గురిచేయడం తగదని శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెంది, ప్రజలకు మేలు జరగాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజలు తిరస్కరించిన బిఆర్ఎస్ నేతల్లో మార్పు రాలేదని, అధికారం కోల్పోవడం జీర్ణించుకోలేక ఆ పార్టీ నేత కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కసు వెల్లగక్కుతున్నారని ఆయన మండిపడ్డారు. ఫోర్త్ సిటీ కాదు అది ఫోర్ బ్రదర్స్ సిటీ అని కేటీఆర్ ఎద్దేవా చేయడం ఆయన కుటిల రాజకీయాలకు నిదర్శనమన్నారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి వాస్తవాలు గుర్తించకుండా సీఎం రేవంత్, ఎమ్మెల్యే కసిరెడ్డిపై ఆరోపణలు చేయడం తగదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, సర్వే కోసం మార్కింగ్ ఇచ్చిన ప్రాంతాలలో ఎక్కడ రేవంత్ రెడ్డి కుటుంబానికి సెంటు భూమి కూడ లేదని, ఎవరైనా నిరూపిస్తే తాము దేనికైనా సిద్ధమని శ్రీనివాస్ గౌడ్ సవాల్ విసిరారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కొత్తగా ఎక్కడ భూములు కొనుగోలు చేయలేదని, త్రిబుల్ ఆర్ సర్వే చాలా ప్రాంతాల నుండి చాలా సార్లు జరిగిందని, నిర్మాణం ఎక్కడినుండి చేపట్టినా సరే భూముల కోల్పోయే రైతులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. భూసేకరణ జరగకముందే రీజినల్ రింగ్ రోడ్డు పై తప్పుడు ప్రచారం సాగించడం సరికాదని పేర్కొన్నారు. ప్రతిపక్ష టిఆర్ఎస్ ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన ప్రజలు నమ్మరని గుర్తించాలని శ్రీనివాస్ గౌడ్ హితవు పలికారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వస్పుల మానయ్య, దావ ధనుంజయ, మోహన్‌రెడ్డి, విజయ్, అనంతరెడ్డి, జగన్, ప్రభాకర్‌రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గూడూరు భాస్కర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, చందోజీ, చేగురి వెంకటేష్, శ్రీకాంత్, ఖాదర్, షర్పుద్దీన్, ప్రసాద్, శంకర్, సురేష్ నాయక్, రామకృష్ణ ,అజీమ్, డిగ్రీ కృష్ణ, రామకృష్ణ, శేఖర్ పసుపుల శ్రీశైలం, మహేష్, యాదయ్య, పరిథ్ పాల్గొన్నారు.

# సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు కాంగ్రెస్ నేతల క్షీరాభిషేకం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం డి-82 ఉపకాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పెండింగ్‌లో ఉన్న పరిహారం నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారిపై రాజీవ్‌చౌరస్తా వద్ద భూ నిర్వాసితులు, కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నేతలు హాజరై మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా డి-82 ఉపకాలువ ద్వారా ఆమనగల్లు, మాడుగుల మండలాలకు సాగునీరు అందించేందుకు చేపట్టిన కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారంగా 17కోట్ల 60 లక్షల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసి రైతుల ఖాతాలలో జమ చేయడం అభినందనీయమని కొనియాడారు. గతంలో భూనిర్వాసితులు ఎన్నిమార్లు అప్పటి ప్రజాప్రతినిధులకు విన్నవించిన స్పందించలేదని , రైతుల సమస్యను ఇటీవల ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన సమస్యను సీఎం, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పెండింగ్‌లో ఉన్న పరిహారం నిధులు విడుదల చేయించారని తెలిపారు. నిధులు విడుదలకు ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యేకు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా భూ



నిర్వాసిత రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి కార్యదర్శి బిక్య నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మండ్లి రాములు, కడ్తాల్ మండల్ అధ్యక్షుడు బిచ్య నాయక్, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి, ఆమనగల్ మండల మాజీ ఎంపీపీ అనితవిజయ్, మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వస్పుల మానయ్య, మాజీ ఎంపీపీ దావా దానంజయ, కాంగ్రెస్ నాయకులు గూడూరు భాస్కర్‌రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, ఖాదర్, షర్పొద్దీన్, శంకర్, సురేష్ రామకృష్ణ, అజీమ్, కృష్ణా, శేఖర్, మహేష్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22): కడ్తాల్ మండల కేంద్రంలోని గాంధీ కమాన్ ఎదుట శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయరహదారిపై ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వరికుప్పల మహేష్ (31) అనే వ్యక్తి మృతిచెందినట్లు కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల మేరకు కడ్తాల్ గ్రామానికి చెందిన వరికుప్పల మహేష్ అనునతడు తనపని నిమిత్తము కాలినడకన వెళ్ళూ స్థానిక గాంధీ కమాన్ దగ్గర శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా ఆమనగల్ వైపు నుండి హైదరాబాద్ వెళ్తున్న ఒక కోళ్ల ఫామ్ డిసిఎం డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడిపి మహేష్‌కు టక్కర్ ఇవ్వగా బలమైన రక్తగాయలై మహేష్ అక్కడి కక్కడే చనిపోయినట్లు సి.ఐ తెలిపారు. ఘటనా స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సి.ఐ శివప్రసాద్ తెలిపారు. కాగా మృతుడు మహేష్‌కు ముగ్గురు కుమారులు కార్తీక్, శ్యామ్, లోకేష్, భార్య పద్మ ఉన్నారు. మృతుని అన్న వరికుప్పల వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ వివరించారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 22): ఆమనగల్లు పట్టణ సమీపంలోని ప్రజ్ఞ ఉన్నత పాఠశాల 1994-95 బ్యాచ్ పదవతరగతి పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. తమ బ్యాచ్‌కు 30 సంవత్సరాలు నిండిన సందర్భంగా స్థానిక ఆలేటి నారాయణ ఫంక్షన్‌హాల్ లో పూర్వవిద్యార్థులంతా చేరుకొని ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన గురువులను వారు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి పాదపూజ నిర్వహించారు. అనంతరం తమ పాఠశాల రోజులను గుర్తుచేసుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ పబ్లిక్ పాఠశాల పూర్వ కరస్పాండెంట్ ఎం. శ్రీనివాసులు, అశోక్ రెడ్డి, గురువులు మదన్‌మోహన్ , ఉమారాణి, శాస్త్రీ, వెంకటాచారి, పూర్వ విద్యార్థులు సీతయ్య, విజయమోహన్, ఏలె శివప్రసాద్, చిన్న శ్రీను, సంతోష్ కుమార్, లావణ్య, వినీల పాల్గొన్నారు.

# పరిహారం విడుదలపై కెవెల్ఐ భూనిర్వాసిత రైతుల హర్షం

● కెవెల్ఐ డి-82 ఉపకాలువ నిర్మాణంలో మాడ్గుల, ఆమనగల్లు మండలాల్లో భూములు కోల్పోయిన రైతులకు రూ.17కోట్ల 60లక్షల పరిహారం విడుదల ● బ్యాంకు ఖాతాల్లోకి పరిహారం నిధులు చేరడంతో ముఖ్యమంత్రి, ఎంపి, ఎమ్మెల్యేల చిత్రపటాలకు రైతుల పాలాభిషేకం



సి.ఎం, ఎంపి, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామ శివారు వరకు సాగునీటిని అందించేందుకు గతకొన్నేండ్ల కిందట ప్రారంభించిన మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం డి-82 ఉపకాలువ నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు యేండ్లు గడుస్తున్నా భూ పరిహారం అందకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపధ్యంలో తమకు ప్రభుత్వం ద్వారా భూపరిహారం అందించేలా చూడాలని గతకొన్నిరోజుల కిందట కాంగ్రెస్ జిల్లా నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు ఆధ్వర్యంలో భూనిర్వాసిత రైతులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి విన్నవించారు. ఈ మేరకు గత నాలుగురోజుల కిందట ఉప కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిసి భూనిర్వాసిత రైతులకు పరిహారం అందకపోవడాన్ని వివరించినట్లు తెలిపారు. దీంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే కెవెల్ఐ భూనిర్వాసిత రైతులకు పరిహారం అందించేలా చర్యలకు సంబంధితశాఖ మంత్రి, అధికారులకు ఆదేశాలు జారీచేయడంతో 89మంది రైతులందరికి భూ పరిహారం తమ బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతున్నట్లు తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు తెలిపారు. ఈ మేరకు ఆదివారం మాడ్గుల మండలకేంద్రంలో దివంగత కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి విగ్రహం ఎదుట తమకు ప్రభుత్వం ద్వారా భూపరిహారం అందించేలా కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఆదేశాలు జారీచేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా మాడ్గుల మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకులు మసున విష్ణునేత మాట్లాడుతూ గత ఆరేండ్ల కాలంగా భూపరిహారం కొరకు రైతులు అధికారులు, అప్పటి ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఎవరు పట్టించుకోలేదని, రైతుల పక్షాన నిలిచి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపి నియోజకవర్గంలోని మాడ్గుల, ఆమనగల్లు మండలాల రైతులకు 17కోట్ల 60లక్షల రూపాయల నిధులను ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో మాట్లాడి భూ పరిహారం విడుదల చేయించి అన్నదాతల కుటుంబాలను ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, భూనిర్వాసిత రైతులు నూనె పర్వతాలు, జల్లెల మల్లేష్, అన్నెపాక జంగయ్య, బావండ్లపల్లి నర్సింహ్మ, నూనె వెంకటయ్య, కడారి వెంకటయ్య, బొల్లమోని కృష్ణయ్య, వరికుప్పల ఇదమయ్య, జక్కుల జంగయ్య, దుబ్బకు శ్రీకాంత్, నూనె మల్లేష్, తిరుగుడు మహేష్, నూనె తిరుపతయ్య, నూనె శేఖర్, దేరంగుల లింగం, జల్లెల రాజు, నూనె దుర్గయ్య, బొల్లపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): న్యూఢిల్లీలో జరిగే 10వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ) ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనడానికి ఆదివారం శంషాబాద్ విమానాశ్రయం నుండి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఢిల్లీ వెళ్లారు. ఆయనతోపాటు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ కూడా ఢిల్లీ వెళ్లారు. సెప్టెంబర్ 23, 24 తేదీలలో జరగనున్న 10వ సి పి ఏ కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్రం నుండి స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ ప్రకాష్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లెజిస్లేటివ్ సెక్రటరీ డా వి.నరసింహా చార్యులు, జాయింట్ సెక్రటరీ ఉపేందర్ రెడ్డిలు కూడా ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొంటున్నారు. ఆయన వెంట ఓఎస్డి పి. వెంకటేశం ఉన్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

షాద్‌నగర్, మేజర్ న్యూస్: చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతిచెందిన సంఘటన ఫరూఖ్‌నగర్ మండలంలో ఆదివారం చోటుకుంది. వివరాలిలా ఉన్నాయి. ఫరూఖ్‌నగర్ మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో వాగులో చేపలు పట్టేందుకు కుర్వగూడ అంజయ్య తన భార్య యాదమ్మ తో కలిసి వెళ్లాడు. భార్య ఒడ్డున కూర్చుని ఉండగానే వల పట్టుకుని అంజయ్య చేపల కోసం వాగులోనికి ప్రవేశించాడు. చేపల వల అతని కాళ్లకు చిక్కుకోవడంతో భార్య యాదమ్మ ముందే భర్త ఆర్తనాదాలు చేస్తూ మృత్యు ఒడిలోనికి చేరుకున్నాడు.



# ఏకగ్రీవంగా సాయి హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక

అధ్యక్షునిగా మధుసూదన్
ప్రధాన కార్యదర్శిగా పి. మోహన్ రెడ్డి



నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సాయి హిల్స్ కాలనీ నూతన సంక్షేమ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాలనీ ఎన్నికల అధికారులు తెలిపారు. కాలనీవాసుల సూచన సలహా మేరకే కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ హరి శంకర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీవాసుల ఐక్యతతోనే నూతన కార్యవర్గం ఏర్పడిందని, వారికి అభివృద్ధిలో అండగా ఉంటానని, నిస్వార్థంతో కాలనీ అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శి మాట్లాడుతూ..

మా పై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీ వాసులకి ఎల్లపుడు ఋణపడి ఉంటామని కాలనీ మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తూ, సమిష్టి నిర్ణయాలతో ముందుకు సాగుతూ కాలనీ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేసి కాలనీ అభివృద్ధి కి పాటుపడుతా మని పేర్కొన్నారు. ఉపాధ్యక్షులుగా రవి, కిరణ్ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేణు, రాజీ రెడ్డి, శ్రవణ్ రెడ్డి కోశాధికారి హరినాథ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు భానుప్రకాష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి శ్రవణ్‌ను నియమించినట్లుగా వారు వెల్లడించారు.



# ఆటో కార్మికులకు అండగా ఉంటాం

● మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ
ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్



ఆటో కార్మికులతో మాట్లాడుతున్న మైలారం ప్రదీప్‌కుమార్

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22) : కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు అండగా నిలుస్తుందని నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్ అన్నారు. ఆదివారం వట్టినాగులపల్లి ఆటో యూనియన్ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతుందని తెలిపారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. అంతేకాకుండా లైసెన్స్ లేని వారికి లైసెన్సులను ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఏ సమస్య వచ్చినా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# వికారాబాద్ జిల్లాలో రెండు చైన్ స్నాచింగ్ సంఘటనలు

● వికారాబాద్‌లో సఫలమైన దొంగలు
● కులకచర్లలో విఫలమైన దొంగలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22):
వికారాబాద్ జిల్లాలో ఆదివారం ఒకే రోజు రెండు చైన్ స్నాచింగ్ సంఘటనలు చోటు చేసుకున్నాయి. కాగా చైన్ స్నాచింగ్ దొంగలు వికారాబాద్‌లో సఫలం కాగా, కులకచర్లలో మాత్రం విఫలమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ పట్టణం, శివరాంనగర్ కాలనీ ఆదివారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో గౌండ్ల విద్యావతి కిరాణ షాప్‌లో ఒక వ్యక్తి వచ్చి 5 సిగరెట్లు ఇవ్వమని అడిగాడు. సిగరెట్ డబ్బి తీసుకోవడానికి విద్యావతి కిందికి వంగగా, సదరు వ్యక్తి ఆమె మెడలో ఉన్న 2.5 తులాల బంగారు గొలుసు ను గుంజుకుని పారిపోయాడు. విద్యావతి దొంగ దొంగ అని అరువగా, అప్పటికే మరో వ్యక్తి ఆన్ చేసి పెట్టి రేడీగా ఉంచిన స్కూటీపై ఎక్కి పారిపోయాడు. కాలనీ వాసులు వెంబడించగా నిందితులు దొరుకకుండా పారిపోయారని వికారాబాద్ సిఐ నాగరాజు తెలిపారు. అదేవిధంగా కుల్కచర్ల మండల కేంద్రంలోని చైన్ స్నాచర్ హల్చల్ సృష్టించారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని మలిపెద్ది రత్నమాల మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఓ కిరాణా షాప్ నడిపిస్తున్నారు. కాగా ఆదివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఆ యొక్క కిరాణ షాప్‌కు ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వచ్చి రెండు సిగరెట్లు ఇవ్వమని అడగగా సిగరెట్లు ఇచ్చే క్రమంలో ఓ వ్యక్తి మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కునే ప్రయత్నం చేయగా ఆమె బంగారు గొలుసును గట్టిగా పట్టుకొని గట్టిగా అరవగా అట్టి వ్యక్తి గొలుసును విడిచిపెట్టి బయట ఉన్న స్కూటీపై పారిపోయాడు. అట్టి గొలుసు ఐదు తులాలు కలిగి ఉందని ఆ యొక్క చైన్ స్నాచర్ల పై చర్యలు తీసుకోవాలని ఆదివారం కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని సీసీ ఫుటేజ్ ద్వారా వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 22):
కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో వడ్ల మమత(16) మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి అందించిన ఆర్థిక సహాయాన్ని ఆదివారం కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, నాయకులు సాయి, దస్తప్ప, రాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.